# రాధా రమణీయం

'అర్థి'



రమణారావు బలవంతపు చావు చచ్చినందుకు విచారించి "అయ్యోపాపం" అని ఒక్క కన్నీటి చుక్కను విదల్చకపోయినా, రాధమ్మ తాడు తెగినందుకు మాత్రం "హమ్మయ్య... తగినశాస్తి జరిగిం"దని హాయిగా నిట్టూర్చారు- నోట్లో వేలేసుకుని చీకే ఆరేళ్ళ బొట్టి వెధవ మొదలుకొని, జుట్టు పండిపోయిన శతవృద్ధుల వరకూ అందరూ ఆ ఊళ్ళో. అంతమాత్రాన రమణారావు మీద వాళ్ళకెవరికీ ఏమాత్రం జాల్లేదని ఊహించుకుంటే అది శుద్ధ తెలివితక్కువ పనే. అసలు రాధమ్మ తాడు తెగినందుకు, వారంతాఅంతగా సంతోషించే కారణం-రమణారావు చచ్చింతర్వాత అతనిపై జాలి వల్లే. రమణారావు చావుకు ఉత్తరక్షణానే అయిదోతనం కోల్పోయిన రాధమ్మ - సాక్షాత్తూ రమణారావు అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భార్యేఅయినా, ఊళ్ళోవాళ్ళు ఆవిడమీద జాలిచూపించలేదు- సరిగదా శాపనార్థాలు పెట్టారు. విచిత్రం ఏమిటంటే మొగుడు చచ్చింతర్వాతైనా ఊళ్ళోవాళ్ళకు అతని మీద కలిగిన జాలిలో నూరోవంతైనా, అతడు బ్రతికుండగా రాధమ్మకు లేకపోయినా కనీసం ఇలా అర్థాంతరపు చావు చచ్చి అతడు తనకు చేసిన అన్యాయానికి తనమీద తనైనా జాలి చూపించుకుంటుందో లేదో కూడా ఎవరికీ తెలియదు.

బ్రతికున్న రోజుల్లోనే కాకుండా, చచ్చింతర్వాత కూడా రమణారావు రమణారావులా కాక, "రాధమ్మ మొగుడు"గానే చెలామణీ అయ్యాడు. అధవా, ఇంకా రాధమ్మంటేనే తెలీని కొన్ని పిల్లకాకులకు, గవర్రాజుగారి కొడుగ్గానో, శివాలయ్యగారి మనవడిగానో-ఇలా ఫలానావారికి సంబంధించిన గొడ్డూ, గోదాలాంటి శాల్తీల్లో ఓ ఫలానాశాల్తీగా తప్ప చచ్చేనాటికి ముప్ఫై అయిదేళ్ళు మీదేసుకున్నా, రమణారావులా మాత్రం తెలీదు.

అసలు రమణారావు చిన్నప్పటినుండీ అర్భకుడే. వాళ్ళ బామ్మ బ్రతికున్నంతవరకూ, అంటే రమణారావుకు ఏడోయేడు వచ్చేవరకూ నిక్కరు వేసుకునేవాడుకాదు ఏ ఒక్కరోజూ కూడా. ఐతే, ఇప్పుడు రమణారావు బలవంతపు చావుకు అతడు ఎంతమాత్రం ఎలా కారకుడు కాదో, అప్పుడు నిక్కరువేసుకోకుండా,బోసిమొలతోతిరిగినందుకూ-అంతేకాదు. "ఏడేళ్ళ బొట్టి వెధవకు నిక్కరూ - నీల్లులూ ఏవిటి నా మొహం, నిక్కోసి - అలా చిరుబొజ్జతో నిలబడితే, సాక్షాత్తూ ఆ మువ్వగోపాలుడున్నట్లుంటేనూ...!" అంటుండేదట వాళ్ళ బామ్మ, ఒంటిమీద నూలుపోగు లేకుండా ఈ మువ్వగోపాలుడ్ని వీధరుగు మీద నిలబెట్టి.

అలా ఏడేళ్ళబామ్మ వటపత్రచ్ఛాయలో పెరిగి, తర్వాత తండ్రి అగ్నిహోత్రాలతో అతి పవిత్రంగా స్కూల్ ఫైనల్ పాసై, అనక నాలుగేళ్ళ కాలేజీ జీవితంలోనూ, రెండేళ్ళ యూనివర్శిటీ జీవితంలోనూ - ఏ మాత్రం కూడా ఓ వ్యక్తికి ఉండాల్సిన కనీస ప్రాముఖ్యతనూ - ఉనికినీ సంపాదించుకోలేక పోయాడు.

కాలేజీలో ఆఖరు సంవత్సరం చదువుతుండగా కాబోలు - రమణారావు పెళ్ళి జరిగింది. రాధమ్మను (అప్పట్లో రాధ లెండి) చూసే నాటికి, అతనికి పెళ్ళంటే డెఫినిషన్ ఏవిటని అడిగిన ఓ మిత్రుడికి సమాధానం ఏమనిచెప్పాలో తోచక తెల్లబోయి నిల్చున్నాడు. పైగా తెలియనివాడు తెలియనట్లూరుకోక ఆ రాత్రల్లా చెడ ఆలోచించి మర్నాడు మెల్లిగా బయట పెట్టాడట 'పెళ్ళికీ పేరడైజ్‌కూ (మిల్టన్ రాసిన 'పేరడైజ్ లాస్ట్' చదివిం తర్వాత) సంబంధం ఉండి ఉంటుందని అనుమానంగా ఉందని.అలాంటి ప్రబుద్ధుడు రాధమ్మను పెళ్ళిచేసుకుంటున్నాడంటే, అప్పట్లో ఎవరికీ నమ్మబుద్ధి కాక "నాన్సెన్స్... గొంతుకోక్కసినా నమ్మలేం - రాధమ్మే వీడ్ని చేసుకుంటుందట" అని సిద్ధాంతీకరించారట. అయితే, ఎవర్ని ఎవరు చేసుకున్నది అప్పుడు ఇదమిద్ధమని ఋజూ కాకపోయినా, ఆ తర్వాత రమణారావు నిజజీవితంలోకి అడుగు పెట్టిన కొద్ది రోజులకే తేలిపోయింది. రమణారావు ఫ్రెండ్స్ చేసిన సిద్ధాంతం నూటికి నూట్నొక్కపాలూ కరెక్టని.

రమణారావు యూనివర్శిటీనుండి డిగ్రీ చేతబుచ్చుకుని బయటకొచ్చిన నాటికి- దానాదీనా గవర్రాజుగారు మిగిల్చిందేవీ లేదు. అతనికి ఆ డిగ్రీ, డిగ్రీకి తోడు "రాధమ్మ మొగుడుగా" ఓ డిజిగ్నేషనూ తప్ప.

భారత దేశంలో లక్షలాది యువకులకు మల్లే రమణారావు కూడా యువక వృద్ధుడుగా పరిణామ దశను మార్చుకోవడం ప్రారంభించింది ఇక్కడి నుండే. కాని పెద్దగా చెప్పేందుక్కూడా ఏదీలేదు. కొంపలార్చుకుపోయే పరిస్థితులూ కాదు. సింపుల్‌గా చెప్పాలంటే రమణారావు యం. ఏ., ది గ్రేట్ అండ్ రాధమ్మ మొగుడుకు (ఇది ఎక్స్‌ట్రా క్వాలిఫికేషన్ తప్ప- రికమెండేషన్‌గా మాత్రం పనికిరాలేదు ఉద్యోగమనే తిమింగలం వేటలో) ఆ నాటినుండి ఈ కథకు మూలకారణమైన అతని చావురోజు వరకూ కూడా ఉద్యోగం దొరకలేదు. అంతమాత్రానే అతడు ఇంత అఘాయిత్యప్పని చేశాడు అన్న ప్రశ్నకు 'ఔను' ని ఒప్పుకోవడం చచ్చి స్వర్గాన ఉన్న అతని ఆత్మను క్షోభపెట్టడం (మన కర్మ సిద్ధాంతం ప్రకారం) తప్ప మరేవీ కాదు.

ముందు చెప్పినట్లుగా రమణారావు ఎంతటి అగర్భ అర్భకుడో, అంతకు రెండు రెట్లు మహాచెడ్డ పిరికివాడు.

క్రిస్టీన్ కీలర్‌కు ప్రపంచ చరిత్రలో ఏ స్థానం వుందో, అసలు క్రిస్టీన్ కీలర్ ఎవరో తెలీకపోయినా రమణారావు మిత్రులు "ఆహా... ఓహో..." అంటూ లొట్టలు వేసుకుంటూ వర్ణించి కథలు కథలుగా చెప్పుకునే క్రిస్టీన్ కీలర్ అంగసౌందర్యమంటే చలిజ్వరం వచ్చే దతనికి. అంతెందుకు, తెలుగు సినిమారంగం వి. ఐ. పి. లిస్ట్‌లో మొదట కన్పించే జ్యోతిలక్ష్మిగాళ్ళా

హాలీవుడ్ వెళ్ళాల్సిన అవసరం లేకుండానే, ఆ భరత నాట్యాన్ని తన శరీరం ద్వారా మన ముందు కుమ్మరించే బాలామణి హెలెన్ గానీ, రవణారావుకి కనీసం ముఖ పరిచయం గాళ్ళ లిస్టులోకైనా రారు. కుమ్మరి పురుగులా తొలిచే వయస్సు బాధ పడ్లేక (తనకు తెలీకుండానే) అప్పుడప్పుడూ వాళ్ళను గురించి తెల్సుకోవాలన్పించినా ప్రొఫెసర్ పట్టాభిగారు చూస్తారనో, ఆచార్యులు రంగనాయకులు గారు కళ్ళెర్రజేస్తారనో భయం. ఆ తెలుసుకోవాలన్పించేఅభిలాష పీకనునొక్కేసి రవణారావును నేటికి ఎ-సర్టిఫికెట్ సినిమాకు వెళ్ళే అర్హత లేకుండా చేసింది మానసికంగా.

ఇంకా చెప్పాలంటే. షీలాషబ్నమ్, తనతో. "అఫ్ఫేర్" సినిమాకు, రెండో ఆటకు రమ్మని పట్టపగలు, అందునా కాలేజీ కాంటీన్ ముందు నిలేసి, ఆహ్వానించినపుడు, వెళ్తే బావుండునన్పించినా, కళ్ళముందు గవర్రాజుగారి బుట్టమీసాలూ-బుట్ట మీసాల్లోనుండి, గుట్టుగా తొంగిచూసే దుబ్బముక్కూ...గర్రా...గర్రాలు కన్పించేసరికి చెమటలు పట్టి నాన్నారి పర్మిషన్ కోసం రాయాలనుకుని. తియ్యగా నవ్వుతున్న షీలా పెదాలమీద దృష్టిపడి, ఓ క్షణం మైమరిచి, ఆ పెదాలమీద తడి "'తేనె' వల్ల వచ్చిందా! పంచదార పాకంవల్ల వచ్చిందా చెప్మా..." అన్న మీమాంసలో పడి, ఉత్తర క్షణంలో తనను చూసి పెద్దగా నవ్వుతున్న మిత్రుల్ని చూసి, తంగారు పడిపోయి.

"షీలారూ...నాన్నతో సినిమాకు..స.స..స.. సారీ...నాన్నారూ. షీలాతో సినిమాకి...అహ... హె...హె...మి...మ్మి...మ్మీతో సినిమా... ఏవిటి నీ ముఖం?...స...సారీ...నాముఖం..." అంటూ అష్టపదులు ఆలాపిస్తూ, స్పానిష్ డేన్స్ చేసి అలసిపోయాడు మధ్య మధ్యలో కథాకళి కలిపి.

ఆ ఫలానా రవణారావుకు ఎవరూ ఉద్యోగం ఇవ్వలేదంటే ఆశ్చర్య పడాల్సిందే మాత్రం లేదు. ఇందుకు ఉద్యోగం ఇవ్వని ఆ ఎవర్నీ తప్పుపట్టాల్సిన పన్లేదు మరి. (ఎందుకంటే వాళ్ళుగానీ. ప్రభుత్వంగానీ ఈ రవణారావులాంటి అమాంబాపతులకోసం ఉద్యోగాల్ని రాసులు పేర్చుకులేవు. పైగా- గిరీశం అంతటివాడే- ఉద్యోగం, సద్యోగం దొరక్క, సాగినంతకాలంపూట కూళ్ళమ్మనీ. సాగని రోజుల్లో బుచ్చమ్మని, ఇలా ఆడవాళ్ళను అడ్డం పెట్టుకునిగాని. రోజులు గడుపుకు రాలేక పోయాడంటే...ఇక ఆఫ్టరాల్ రాధమ్మ మొగుడనగా ఎంత!)

అలా అలా మూడూ. నాలుగూ. ఐదేళ్ళు గడిచిపోయాయి. రవణారావు నిరుద్యోగిగా స్థిరపడిపోయి ఈ నాలుగైదేళ్ళ లోనూ చాలాచాలా మార్పులు జరిగాయి. మొదట మొదట్లో శివాలయ్యగారి మనవడికి యాడా ఉద్దోగం దొరకలేదంటగా—!" అని రాజుగారి రచ్చబండ దగ్గరా. తుమ్మల చెరువుపక్కనున్నఅంకాలమ్మ గుడి దగ్గరా ప్రారంభమైన గుసగుసలు..."ఇంతింతై వటుడింతై..." అన్నట్లు.. "ఆఁ... ఎం సతుకులెద్దూ... ఏం పెయోజనం? ఎద్దంత మగాడు ఉద్దోగం లేకుండా తిరగడానికి... సీ...సీ... సిగ్గూ ఎగ్గూ మడిసికి...!" అని పట్టపగలు, పబ్లిగ్గా రవణారావు ముఖానే అనేంత వరకూ సాగాయి. ఐతే, ఇలా అనేందుకూ. ఇంకా చాలాచాలా అనేందుకూ. ఊళ్ళోవాళ్ళు ముక్తకంఠంతో (ఐకమత్యం కావాలిమరి) సర్వ సన్నద్దంగా ఉన్నా. ధైర్యం లేక రవణ్రావే తన మొహాన్ని చాటు చేసుకునేవాడు వాళ్ళింటి వసారాలోని గింజల గాదె. (గింజలగాదె అయినంత మాత్రాన అందులో గింజలుండాలని ఎక్కడా రూలులేదని గమనించ ప్రార్థన) దాటిరాకుండా.

ఆ లెక్కని - ఆ రాధారవణుడు, ఆ 'గింజల గాదె' వెనక నన్నా సుఖంగా ఉండగలిగాడా అంటే రాధమ్మకు మాత్రమే ఆ ప్రశ్నకు సజావైన సమాధానం తెలుసు. రాధమ్మ కూడా మొదట్లో మొగుడంటే, ప్రేమా, ఆపేక్ష లేక పోలేదు. ఒక వేళ, నిజంగా అలాంటి దేవీ లేకపోయినా, పెళ్ళయిన ఓ సంవత్సరం. రెండు సమ్వత్సరాల వరకూ, ఉన్నట్లు బయట ప్రపంచానికి కనిపించింది. క్రమంగా, నిరుద్యోగిగా మొగుడి సరీస్ పెరిగినకొద్దీ, ప్రపోర్షనేట్‌గా ఆ ఆపేక్ష, ప్రేమా, తగ్గిపోయి, మొగుడి మీద ఉపేక్ష, నిరసన భావం పెరగ జొచ్చింది. చివరి చివర్లో అతన్ని చూడ్డమంటే, మహాపాతకం చుట్టుకున్నట్టుగానూ, అతనితో మాట్లాడాలంటే అసహ్యంగానూ భావించసాగింది. ఎప్పుడో ఏడెనిమిది నెలలకో సారి మొగుడింటికి రావడం - ఓ పదిరోజుల్లో మళ్ళీ అమ్మగారింటికి మకాం మార్చడం పరిపాటైంది రాధమ్మకు. రాధమ్మకు, ముఖ్యంగా "తన మొగుడు" రెండు చేతులా ఆర్జించడం లేదే... డబ్బు తేలేని మగాడు దేనికి? కాల్చనా! అన్పించేది.

ఇదిలా ఉంటే, ఖచ్చితంగా రవణారావు చావు రోజుకు ఐదేళ్ళ ముందు, తెల్లారేసరికి రవణారావు అంతర్ధాన మయ్యాడు. ఒకటీ. రెండు రోజులు ఈ విషయం ఏమంత పెద్దగా పట్టించుకోవాల్సిన విషయంగా. ఆ ఊళ్ళో వాళ్ళకూ, రాధమ్మకూ అన్పించక పోయినా - రోజులు గడుస్తున్న కొద్దీ ఈ వార్త ఊరూ - వాడా పాకిపోయింది. అందుకు, "రవణారావు లేచిపోయాడు" అని వాళ్ళంతా సమాధానపడి ఉందురు కాని, రవణారావు ఆడది కానందువల్ల అది కుదరలేదు. మరైతే, "రవణారావు ఏమైనట్లు?" అన్న ప్రశ్నకు, ఓ నాలుగైదు నెలల తర్వాత పేపర్లలో ప్రత్యక్షమైన, "శ్రీకాకుళం ప్రాంతంలో నక్సలైట్ల దుండగాలు 'రమణారావు' ప్రభృతులకై పోలీసు బలగం ('బలగం'గా తప్ప ఒంటరిగా ఏ పోలీసుకూ ఆ దమ్ములేవా?!!!) గాలింపు" అన్నవార్త సమాధానమైంది.

ఒక్క సారిగా ఈ విషయం విన్నప్పుడు మీరూ. నేనూ ఎలా నమ్మమో, ఆ ఊళ్ళో వాళ్ళు కూడా ససేమిరా నమ్మాలన్పించలేదు.

"ఔరా... శివాలయ్యగారి మనవడూ!" అన్నారు.


"హోరి పిడుగా!" అన్నారు మరికొందరు.

"ఎవరూ? మన గవర్రాజు కొడుకే!" అనుకొన్నారు ఇంకొందరు.

"నిజంగా రాధమ్మ మొగుడేనంటావా...!" అని మిగిలినవారు.

ఏదెలా ఉన్నా, కాలం గడిచిన కొద్దీ రవణారావు జాడ తెలీనందువల్ల నమ్మక తప్పలేదు అందరికినీ, రాధమ్మతో సహా!

మరో విశేషమేమిటంటే, రవణారావు మాయమైపోయిన నాలుగో నెలనుండీ, రాధమ్మ పేరిట ప్రతి నెలా వందా, రెండొందలూ, మనియార్డరు వస్తుండేది, అతనిదగ్గరినుండి. దీంతో, అతను నిజంగానే నక్సలైట్లలో చేరిపోయాడనీ, ఇలా 'దోపిడీ' సాగిస్తూ పెళ్ళానికి డబ్బు పంపుతున్నాడనే "ఎలిబీ" అతన్ని నక్సలైట్‌గా స్థిరపరిచింది క్రమేణా! ఇక్కడ మీకో సందేహం రావచ్చు. "మరి మొగుడి గురించి రాధమ్మ వాకబుచేసేందుకు ప్రయత్నించ



గట్టుపల్లి లలితాసుబ్రహ్మణ్యం, నెల్లూరు - 1

లేదా ?" అని.

నిజమే... ప్రయత్నించాల్సిందే తప్పకుండా! కాని, రాధమ్మ "మనువు" కాలం నాటిది కాదు. "అయ్యో! పతిపాదసేవ చేసి ఆ నీళ్ళు నెత్తిన చల్లుకునే అవకాశంలేదే!" అని బెంగెట్టుకోడానికి. అప్పటిలాంటి "బానిస" అంతకంటే కాదు. అంచేతే మొగుడి గురించి అంతగా ఆలోచించేది కాదు రాధమ్మ. అలవాటుగా ముప్పై మూడో నాటికి అందేడబ్బు ఆలస్యమైతే తప్ప అద్దైనా, ఆ ఆలస్యంగా వచ్చే డబ్బుగురించేగాని, మొగుడిగురించి కాదు.

పోనీ, ఇదలా సాగితే. ఈ జంఝాటం - అంటే రాధమ్మతోగానీ, రాధమ్మ మొగుడితోగానీ, ఏ పేచీ వుండేది కాదు మీకూ నాకూనూ. కారణం - దేశంలో కాస్తో కూస్తో నిరుద్యోగులూ, అంతో ఇంతో నక్సలైట్లూ వుంటూనే వున్నారు ఈ మధ్య కాలంలో. ఐనా సరే, ఇంతమంది గురించి చెప్పుకోకుండా రవణ్రావు గురించే చెప్పాల్సి వచ్చిందంటే-అదీ రవణ్రావు చచ్చిం తర్వాత చెప్పాల్సిన కారణం - నెల్రోజుల క్రితం టూరిస్టు బస్‌లో దేశాలమీద పోయి, మూడ్రోజుల క్రితమే తిరిగొచ్చిన అప్పల్నాని.

"ఠక్...కోన్‌కిస్కా అప్పల్నానికీ - రవణ్రావుకీ ఏపాటి బాదరాయణ సంబంధం?" అని మీరు ప్రశ్నిస్తే? "అప్పల్నాని కాదు - వస్తూ వస్తూ, అప్పల్నాని మోసుకొచ్చిన వార్త" అని చెప్పాల్సి వస్తుంది.

ఆ వార్తా సారాంశం- అప్పల్నాని రవణ్రావును చూశాట్ట, ఐతే, 'నక్సలైట్'గా కాదు. మద్రాస్ పోర్టులో బస్తాలు మోసేకూలీగా చూశాట్ట.

ఐదేళ్ళ క్రితం రవణ్రావు నక్సలైట్లలో చేరాడన్న వార్తలాగే, ఇదీ మర్రోజుకు ఆ చుట్టుప్రక్కల గుప్పుమంది. ఆ నోటా ఈ నోటాసాగి, రవణ్రావు మావగారి వరకూ వెళ్ళింది ఈ వార్త. కూతురి కాపురం అలా కాలిపోయినందుకు, దిగులుతో అల్లాడిపోతున్న ఆముసిలాయన ఈ వార్త. వినీ వినగానే, అప్పల్నానిని వెంటేసుకుని మద్రాస్ వెళ్ళి, రవణ్రావును బలవంతంగా మళ్ళీ లాక్కురావడంతో, అతని జీవితంలో ఆఖరు మలుపు తిరిగింది. అతను ఊళ్లో అడుగుపెట్టీ పెట్టడంతోనే ఆ ఊరి చిన్నా, పెద్దకు మంచి అదను దొరికింది.

కోసేరు వేసుకుని పొలం వెళ్తున్న పెదకాపుగారి అల్లుడు (ఇల్లరికం), ఊరి మొదట్లోవున్న బంట్రోతు చెట్టుదగ్గర ఎదురైన రవణ్రావునుచూసి "హి...హి...హి...ఏహెహె...నువ్వేటో నక్సలైట్లతో చేరినవని మేమనుకుందంతా అబద్ధమంటగా! ఐనా...ఇదేం బావుండలేదెహె. మా బామ్మరిది తోడల్లుడు చూసినా...! డిప్టీ కలకటేరు పని సేత్తంటే, నువ్వు బత్తాలు మోయట మేందంటా? సరిసర్లే...పొద్దెక్కుతంది. ఇకపా...!" అంటూ పెదకాపుగారి అల్లుడైతే ముందుకు వెళ్ళాడు కాని, రవణ్రావుకు మాత్రం అడుగు ముందుకు పడలా పావుగంట వరకూ!

నాలుగడుగులువేసి బండెల దొడ్డిదగ్గరకు చేరేలోగా మరో విసురు పదేళ్ళ క్రితం శాశ్వతంగా మొగుడు పుచ్చుకున్న సింఘను కారణంగా - తన దురదృష్టాన్ని (ఇది మన కర్మ సిద్ధాంతం ప్రకారమే) నిందించుకుంటూ, "ఎహో, కృష్ణా, రామా అంటూ కాలం వెళ్ళదీస్తున్నది పాపం" అనిపించుకోవాలని తాపత్రయపడే వెంకాయమ్మగారు, ఎదురుగా వస్తున్న మనిషిని పరకాయించి చూసి- "నువ్వు... నువ్వు శివాజయ్యగారి మనవడివి కాదుటోయ్!" అని రవణ్రావు 'ఔన'ని తలూపగానే,

"హోరి దేవలాయ్. నీకిదేం పొయ్యేకాలం-అసలిలాంటి బుద్ధులు మీ ఇంటా, వంటా ఉన్నాయా అంటూ? ఐనా ఎంత ఖర్మొచ్చిందిరా బాబూ!" అంటూ ముందు మెటికలు విరిచి, మూతి ముడిచి, అనక బుడి బుడి రాగాలు తీసింది

ఇలా రవణ్రావు ఊళ్లో అడుగుపెట్టిన క్షణం నుండీ. అతనుఉరిపోసుకు చచ్చిపోయిన నిముషం వరకూ. జరిగినవన్నీ చెప్పుకోవాలంటే. సవాలక్ష చెప్పుకోవచ్చు.

ఈ సవాలక్ష ఒకేత్తు - రవణ్రావు చచ్చిపోయిన రాత్రి. రాధమ్మ మొగుడిమీద జరిపిన దాడి ఒకెత్తూనూ.

ఆ ఊళ్ళోవాళ్ళు రవణ్రావు పక్కనుండేకాక సైమల్టేనియస్‌గా రాధమ్మ పక్కనుండి కూడా నరుక్కు వచ్చారు.

ఛీ.....ఛీ అదేం మొగుడమ్మా చట్టుబండలు మొగుడు...అలగా జనంలాగా బస్తాలు మొయ్యడమేపిటి రాధమ్మా...!" అన్నారు కొందరు.

"ఛూ... ఎక్కడ్నించి తెచ్చి కట్టాడే నీకు తల్లీ మీ నాన్న ఈయన్ని...! అన్నారు మరి కొందరు.

ఐనా...మహానుభావుడు శివాజయ్యగారంటే అప్పట్లో ఎంత పేరూ - ఎంత ప్రతిష్టా...! ఆ వంశంలో తప్ప బుట్టాడే తల్లీ" అని ఇంకొందరు.

"హవ్వ... ఇంత బతుకూ బతికి ఇంటెనక మాల చచ్చినట్లు... ఇదేం విడ్డూరమమ్మా...! మీ మావగారు గవర్రాజుగారు మాత్రం ఇంట్లో ఇంత ఉన్నా, లేక పోయినా. పులిలాగే తిరిగారు ఆయన బతికున్నన్నాళ్ళూ...! అని మిగిలిన వారు.

అలాగే రాధమ్మా అనుకుంది. బస్తాలు మోసే యం. ఎ. చదివిన కూలివాడి భార్యగా ఐనందుకు బాధపడక పోయినా, రాధమ్మ మొగుడు బస్తాలు మోసే వాడు అవడం. సహించలేక పోయింది రాధమ్మ. ఫలితంగానే, ఆ రాత్రి శివమెత్తినదాన్లా మొగుడ్ని నానా మాటలూ అని. దులిపేసింది, నలుగుర్లోనే, నడి బజార్లోనే...

ఆ అన్న మాట లేవిటి...దులిపేసిన ఉదంతం ఎలాంటిదీ అన్న విషయాలు మనం చెప్పుకోవాల్సిన పన్లేదు.

కారణం - ఆ రాత్రే, రవణ్రావు. యం. ఏ. డిగ్రేట్ అండ్ రాధమ్మ మొగుడు ఉరిపోసుకు చచ్చిపోయాడు కనక.

ఐతే, ఇంత జరిగినా, తమ వంశంలో ఇంటా వంటా లేనివీ - తనకి ప్రత్యేకంగా ఉన్నవీ అవి అంటరూ. అన్న ఆ బుద్ధు లేవిటో రవణ్రావుకు అర్ధం కాలేదు. కొన ఊపిరి పోయేవరకూ కూడా..

కథ ఇంతటితో ఐపోయింది. ఈ మిగిలినదంతా రచయిత గొడవ. ఇంతవరకూ కథ చదివిన తర్వాత ఏమాత్రం కొంచం ఓపిక ఉన్నా. ఈ కాస్తకూడా చదవ ప్రార్థన. ఈ కథ ఎవర్నీ ఉద్దేశించి రాయలేదు. ఎప్పుడో 1935 లో,

"నిప్పులు చిమ్ముకుంటూ
నింగికి నే నెగిరిపోతే
నిబిడాశ్చర్యంతో వీరు...
నెత్తురు కక్కుకుంటూ
నేలకు నే రాలిపోతే
నిర్దాక్షిణ్యంగా వీరే..."

అని శ్రీశ్రీగారు రాసిన గేయం మొదట చదివినపుడు ఏమీ అర్థం కాలేదు. కాని, ఈనాడు లోకాన్ని అంతో యింతో చదవడం నేర్చుకున్న తర్వాత, అందునా ప్రస్తుత పరిస్థితుల్లో ఎంత చదివినా ఉద్యోగాల్లేకుండా, నిస్పృహగా తిరిగే యువకులు ఎదురయ్యే క్లిష్ట సమస్యలెలాంటివో తెలిసిన తర్వాత శ్రీశ్రీగారి గేయంలో ఎంతటి నిజం దాగున్నదో అర్థమైంది. ఐతే మన కథానాయకుడు రమణారావు శ్రీశ్రీగారిలా ఏనాడూ నిజంగా నింగికి ఎగరలేకపోయాడు. ఐనా అతనిచుట్టూ వున్న సమాజం అలా ఊహించుకుని నోళ్ళు తెరిచింది ముందు. తర్వాత జరిగిందేమిటో శ్రీశ్రీ గారి గేయంలోని ఉత్తరభాగాన్ని ఈ కథలోని ఉత్తర భాగాన్ని పోల్చుకుని చూస్తే


## మూడువందలు లేక నాలుగువందలతో కుటీర పరిశ్రమ

జీవితానికి కావలసిన అత్యవసర వస్తువుల ధరల పెరుగుదలమూలంగా, బీద, మధ్య తరగతి ప్రజలు యిబ్బందిపడుతున్నారు. ప్రస్తుత వృత్తితోపాటు సహాయకారిగా మరోపని ప్రారంభం చేయనిదే జీవితాన్ని నెట్టుకురావడం కష్టం. తెలుగు భాషలో రెండు పుస్తకాలు పబ్లిషర్ ప్రచురణ చేసి మార్గము చూపారు. కుటీర పరిశ్రమల ద్వారా ఏ విధంగా లాభాలు పొందునదీ వివరంగా యివ్వబడినది. స్త్రీలు, పిల్లలు యీ పరిశ్రమలను తేలికగా నడపగలరు. ముడిసరుకు. మెషినరీల వివరములున్నవి. పుస్తకము పేరు "అధునాతన కుటీర పరిశ్రమలు". పే. 224. ధర రు. 10/- అన్ని చేతి పనులు. పే. 464, ధర రు. 16/- పోస్టేజి రు. 3-00.

Cottage Industry (PV-6) P. B. 1262, Near Red Fort and Subhash Marg, Behind Recruting Office, Delhi-6. Phone: 262835

## నీవూ నీచుట్టూ ప్రపంచం

# కలకత్తా కాంగ్రెసు ధోరణులు

అఖిల భారత కాంగ్రెసు విషయ నిర్ణయ కమిటి సమావేశం కలకత్తాలో ఈ నెల 27 తేదీన జరిగింది. కాంగ్రెసు మహాసభ జరుగ బోతున్నది. రాజకీయ విధానాన్ని నిర్ణయించే తీర్మానాలన్ని విషయ నిర్ణయ కమిటీ సమావేశంలోనే రూపొందించ బడుతాయి. కాబట్టి నాయకుల ఉపన్యాసాలను, చర్చలనుబట్టి రాజకీయ ధోరణులు ఎలా వుంటాయో సులభంగానే అవగాహన చేసుకో వచ్చు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకర్ దయాళ్ శర్మ విషయ నిర్ణయ కమిటీలో ప్రసంగించుతూ 1970,71 ఎన్నికలో ప్రజలకిచ్చిన వాగ్దానాలను సాధ్యమైనంత త్వరలో అమలు జరుపాలని విజ్ఞప్తి చేశాడు. లోక్‌సభ, రాష్ట్ర శాసన సభలు ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ ప్రణాళికలపై ప్రజలు నిర్దిష్టమైన ఆదేశ మిచ్చారు ప్రజల ఆదేశాన్ని తప్పకుండా అమలు జరుపాలన్నారు. దేశ వ్యాప్తంగా దాదాపు ఒకే విధమైన భూసంస్కరణాలను, పట్టణ ఆస్తుల పరిమితిని విధించాలని. అత్యవసర వస్తువుల టోకువ్యాపారాన్ని స్వాధీనం చేసుకుని, ప్రజలకు చౌకగా అందించాలని ఉటంకించారు.

గరిష్ట పరిమితి చట్టాలను అత్యవసర వస్తువులను ప్రభుత్వ రంగంలో పంపిణీ చేయాలన్న చర్యలను భగ్నం చేసేందుకు స్వార్థ పరవర్గాలు కుట్ర పన్నుతున్నాయనికూడ కాంగ్రెసు అధ్యక్షులు చెప్పుకున్నారు. ఆర్థిక సామాజిక కార్యక్రమాలను అమలు జరపడాన్ని కేవలం ప్రభుత్వ యంత్రాంగానికే వదలివేయకూడదన్నారు. పార్టీపై హెచ్చు బాధ్యత వుందనీ, ప్రభుత్వం- ప్రజలమధ్య వారధిగా పార్టీ వ్యవహరించాలని అన్నారు. ఈ భాధ్యతలను తమ పార్టీయే నిర్వహించగలదనీ, ఇతర పార్టీలేవీ నిర్వహించలేవనీ కూడ చెప్పుతున్నారు.

ఒకవైపున కాంగ్రెసు విధానాలను, కార్యక్రమాలను అడ్డుకొట్టేందుకు స్వార్థపర శక్తులు ప్రయత్నిస్తున్నాయనీ, 1970 నాటి పరిస్థితి పునరావృతమయిందనీ అంటున్నారు. కాంగ్రెసు పార్టీలోనే అలాంటి శక్తులు నేటికీ హెచ్చుగా వున్నాయనే సంగతి అస్సాం ఆందోళనలో బయటపడింది. ఆంధ్రలో కాంగ్రెసు నాయకులు, శాసన సభ్యులే అనేకమంది పరిమితి చట్టాలపై తమకున్న కడుపుమంటను వేర్పాటు వుద్యమాలను బలపరచడంలో వ్యక్తపరుస్తున్నారు. ఇదే పరిస్థితి అనేక

మద్దుకూరి చంద్రశేఖరరావు


---

మీకే అర్థమవుతుంది. పోతే, ఉద్యోగాలు రాకపోవడం యువకుల తప్పా ?

ఆ ఉద్యోగం కోసం "బహుమతులు" చదివించుకునేందుకు, ఇష్టమున్నా, లేకపోయినా, అసలు ఆ డబ్బేలేకపోవడం యువకులతప్పా...?

ఎంత చదివినా ఆ ఉద్యోగం రాకపోయినా,ఏదోలా సరిపుచ్చుకుని, జీవితాన్ని గడిపేసేందుకై,బస్తాలు మొయ్యడం, రిక్షాలు తొక్కడం తప్పుడు పనులా? ఎవరిది తప్పు ? ఏది తప్పు ?? ఇందుకు సిగ్గుపడాల్సిందెవరు?

★




ముగ్గులు ముగ్ధ (లాలం కోడూరు)